శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## ఘనంగా "వార్త" ఈడీ "గౌరవ్ సంఘీ" జన్మదినోత్సవ వేడుకలు



**నెల్లూరు,ఏప్రిల్23 ప్రభాతవార్త-విద్య** ప్రముఖ జాతీయ దిన పత్రిక వార్త ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గౌరవ్ సంఘీ జన్మదినోత్సవ వేడుకలను ఆదివారం నెల్లూరు వార్త జిల్లా ప్రధాన కార్యాలయం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిధిలోని ఆర్‌సీ ఇన్‌చార్జ్‌లు , మండల స్థాయి విలేఖరులు వారి వారి మండలాల పరిదిలో సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా నెల్లూరు ఆర్‌సి పరిధిలో న గరంలోని స్థానిక సావిత్రి నగర్‌లో గల వృద్దుల ఆశ్రమంలో వృద్దులకు పండ్లు, బ్రెడ్స్, బిస్కెట్ ప్యాకెట్స్‌ను వితరణ చేశారు. ఈ సందర్భంగా ఎడిషన్ నిర్వాహకులు బాలు మాట్లాడుతు తమ ఈడి గౌరవ్ సంఘీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని సేవా కార్యక్రమాలు చేపట్టడంసంతోషంగా ఉందన్నారు.రానున్న రోజు ల్లో సంఘీ మరిన్ని పుట్టినరోజు వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సి ఇన్‌చార్జ్ శివ,సీనియర్ రిపోర్టర్‌నరేంద్ర,రిపోర్టర్స్ ప్రమీల,ప్రదీప్,డెస్క్‌సిబ్బంది ఫణీ తదితరులు

## ప్రశాంతంగా గురుకుల ప్రవేశపరిక్షలు



చేజర్ల,ఏప్రిల్23ప్రభాతవార్త:డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ప్రవేశానికై ఆదివారం నిర్వహించిన ఎంట్రన్స్‌టెస్ట్ ప్రశాంతంగా జరిగినట్లు ప్రిన్స్‌పుల్ , చీఫ్ సూపర్నెంట్ భీమవరం శైలజాకుమారి, అబ్జర్వర్ పి.ఉమా రాణిలు తెలిపారు. 5వ తరగతి ప్రవేశపరిక్షకు 310 మందివిద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 223మంది హాజరయ్యారని , 87మంది గైర్హాజ రయ్యాని తెలిపారు. 10వ తరగతి పూర్తి చేసి ఇంటర్‌లో ప్రవేశానికి 171మంది దర ఖాస్తు చేసుకోగా ఆదివారం జరిగిన పరిక్షకు 150మంది హాజరయ్యారని 21మంది గైర్హాజరయ్యారని వారు తెలిపారు. ఫలితాలు వెలువడిన అనంతరం వీరికి ప్రవేశాలుంటాయని వారు తెలిపారు .

## 2024 ఉదయగిరిలో వైసిపి జెండా ఎగురవేస్తాం



**సీతారామపురం ఏప్రిల్ 23 ప్రభాతవార్త** సీతారామపురం మండలంలో ఓగూరువాండ్లపల్లి గ్రామంలో ఆదివారం జగనన్న నువ్వే మా భవిష్యత్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ మెట్టుకూరు చిరంజీవిరెడ్డి పర్యటించారు. గ్రామంలో తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు స్దానిక వైసిపి నాయకుడు యారవ మోహన్‌రెడ్డి,యారవ భాస్కర్‌రెడ్డిలు ఆయనను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతు ఎప్పుడు ఎన్నికలు జరిగినా రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం క్లీన్ స్వీప్ చేస్తుందని అన్నారు.ఇటీవల టైమ్స్‌నవ్ సర్వే వెల్లడించిందని గతంలో కూడా టైమ్స్‌నవ్ చెప్పిన సర్వే విదంగానే వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని ఆయన గుర్తు చేశారు. వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలు రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి అందాయని 90 శాతం ప్రజలు వైసిపి ప్రభుత్వ పథకాల లబ్దితో సంతోషంగా ఉన్నారని అన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో వైఎస్‌ఆర్ కాంగ్రెస్‌పార్టీ బలంగా ఉందని రానున్న ఎన్నికలలో ఉదయగిరి నియోజవకర్గంలో వైసిపి జెండా ఎగురవేయడం కాయమని అన్నారు.ఈకార్యక్రమంలో అయ్యావారిపల్లి సర్పంచ్ చింతనబోయిన దుర్గయ్యయాదవ్,వైసిపి నాయకులు యారవ మోహన్‌రెడ్డి, యార వబా స్కర్‌రెడ్డి,తిరుపతిరెడ్డి,శేఖర్‌రెడ్డి, వెంగలరెడ్డి,రమణారెడ్డి,తోడ చిన్న అల్లూరురెడ్డి,పెద్ద అల్లూరురెడ్డి, ఓగూరు శ్రీనివాసులు, మాజీ సర్పంచ్‌లు చంద్రమౌళి,శ్రీనివాసులు,చిన్నపరెడ్డి,హర్షిరెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డికి ధన్యవాదాలు



**బుచ్చి ఏప్రిల్ 23 ప్రభాతవార్త** తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డికి అపసా ్మనాయకులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రవేటు పాఠశాలల రికగ్నైజేషన్ మూడు సంవత్సరాల నుండి 8 సంవత్సరాలకు పొడిగించి ప్రభుత్వ జీవో విడుదలైన సందర్భంగా వారు హర్షం వ్యక్తం చేశారు.బుచ్చిరెడ్డిపాలెంలోని శ్రీగోపాలకృష్ణయ్య ఇంగ్లీషు మీడియల స్కూల్‌లో జరిగిన విలేఖర్ల సమావేశంలో జిల్లా అపస్మా అద్యక్షులు నేలనూతల శ్రీదర్ మాట్లాడుతు ఎంఎల్‌సి చంద్రశేఖర్‌రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. గెలిచిన నెలలోపే మా పాఠశాలల సమస్యలను తీర్చిన పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎంఎల్‌సి మరియు అపసా ్మ రాష్ట్ర అద్యక్షులు రామచంద్రారెడ్డి,కృష్ణా,గుంటూరు,ఎంఎల్‌సి కల్పలతారెడ్డి,నెల్లూరు జిల్లా తరపున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గత సంవత్సరం ప్రభుత్వ పాఠ్య పుస్తకాల విషయంలో ప్రభుత్వం ప్రవేటు పబ్లిషర్స్‌కి అప్పగించిందన్న విషయం కూడా చాలా సంతోషకరమైన విషయమని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.ఈకార్యక్రమంలో నియోజకవర్గం కార్యదర్శి షేక్ మున్నా,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామసుబ్బారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లేశ్వరరెడ్డి,సీనియర్ కరస్పాండెంట్ మస్తాన్‌సాహెబ్, రవి,శ్రీనివాస్ పాల్గోన్నారు.

## ఆనాటి క్రమశిక్షణే మమ్మల్ని ఇంతటి ఉన్నత స్థానాలకు చేర్చింది



**బిట్రగుంట, ఏప్రిల్ 23 ప్రభాతవార్త** ఆనాటి క్రమశిక్షణే మమ్మల్ని ఇంత ప్రయోజకులుగానూ సమాజంలో అత్యున్నత స్థానానికి చేర్చిందని 1979-80 విశ్వనాధరావుపేట జిల్లా పరిషత్ పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. బోగోలు మండలం విశ్వనాధరావుపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1979-80 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా వారు ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉపాధ్యాయులు తమకు విద్య నేర్పించడంతో పాటు క్రమశిక్షణ కూడా నేర్పించారని అందుకే తాము ఉన్నత స్థానాలు అలంకరించడమే కాకుండా తమ కుటుంబ సభ్యులను కూడా క్రమశిక్షణతో నడిపేందుకు దోహదపడిందన్నారు. అప్పటి విశ్రాంత ఉపాధ్యాయులైన రామచంద్రారెడ్డి, ఆశీర్వాదం, సుబ్రమణ్యంలకు వారు పాదపూజ చేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో భాగంగా ఉన్నత పాఠశాలకు సుమారు లక్ష రూపాయలు విలువ చేసే ఫర్నిచర్, బీరువాలు, సైన్స్ సామాగ్రి, విద్యుత్ గంట వంటివి సమకూర్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోనాధ్యాయుడు రవీంద్రనాధ్‌టాగూర్ పాల్గొన్నారు.

## చెన్నాయపాళెం సముద్రతీరానికి కొట్టుకువచ్చిన యువకుడు మృతదేహం

**కావలి రూరల్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** కావలి రూరల్ మండలం తుమ్మలపెంట గ్రామానికి చెందిన వాయిల లక్ష్మయ్య కుమారుడు వాయిల మహేంద్ర (18)వేసవి తాపానికి స్నేహితులతో సరదాగా శనివారం తుమ్మలపెంట సముద్ర తీరానికి వెళ్లి గల్లంతయ్యాడు.ఈ యువకుడి మృతదేహంఆదివారం కావలి రూరల్ మండలంచెన్నాయపాళెం సముద్ర తీరానికి కొట్టుకువచ్చిందని కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపారు.



# వైసిపి అరాచకపాలనను ప్రజల్లోకి తీసుకెళ్ళండి

**వింజమూరు,ఏప్రిల్23ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న అరాచకపు పాలనను టిడిపి నేతలు,కార్యకర్తలు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళాలని ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు పిలుపునిచ్చారు. ఆదివారం వింజమూరులోని విఆర్ ఫంక్షన్ ప్లాజాలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో ఆయన మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో ఎటు చూసినా అరాచకపు పాలన రాజ్యమేలుతోందని, ఈ పాలన నుండి రాష్ట్రానికి విముక్తి కలిగించే బాధ్యత ప్రజలందరిపై ఉంద న్నారు. ఇటీవల మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన రాష్ట్రానికి ఇదేమి ఖర్మ కార్యక్రమంలో ఒక మంత్రి నిస్సిగ్గుగా బట్టలు విప్పుకొని అర్ధనగ్నంగా నల్ల బెలూన్‌లు చేతబట్టి నిరసన తెలపడం చూస్తే ఈ రాష్ట్రం ఎటు పోతుందోనన్న భయాందోళన ప్రతి ఒక్కరికి కలుగుతుందన్నారు. ఆనాడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, వైఎస్ షర్మిల పాదయాత్ర చేస్తున్న సమయంలో అప్పుడు అధికారంలో ఉన్న టిడిపి ప్రభుత్వం లా అండ్ ఆర్డర్‌ను ఏవిధంగా ఉందో నేడు వైఎస్‌ఆర్ ప్రభుత్వ హయాంలో లా అండ్ ఆర్డర్ ఎలా ఉందో ప్రజలందరూ చూసి సిగ్గుపడుతున్నా రన్నారు. 14ఏళ్ళు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు నాయుడుపై కావాలని కక్షతో అధికారపార్టీ నేతలు అడుగడుగునా ఇబ్బందులు కలుగచేస్తూ గొడవలను సృష్టిస్తున్నారన్నారు. ప్రస్తుతం జరుగుతున్న నారా లోకేష్ పాదయాత్రను, చంద్రబాబు నాయుడు చేస్తున్న ఇదేమి ఖర్మ కార క్రమాలను చూసి అధికార పా ర్టీకి వెను న్లో వణుకు పుడుతుందన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో టిడిపి హయాంలోనే సుమారు 3700కోట్ల రూపాయలతో చేసిన అభివృద్ధి నేటికీ కళ్ళకు కనపడుతుందన్నారు. అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజల పక్షాన ఉంటూ పోరాడుతున్న పార్టీ టిడిపినేనన్నారు. నియోజకవర్గంలో పార్టీలో చిన్నపాటి మనస్పర్థలు ఉన్న నేతలందరూ కలసికట్టుగా వచ్చి పార్టీ గెలుపుకు సహకరించాల న్నారు.టిడిపి సానుభూతిపరులు నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలు చేపడుతుంటే తనవంతు సహాయ సహకారాలు ఎప్పుడూ అందిస్తానన్నారు. ఈ ప్రాంతంలో కాకర్ల సురేష్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. వరికుంటపాడు మండలం కాకులవారిపల్లి కి చెందిన ఎన్‌ఆర్‌ఐ వెంకటేశ్వర్లు ఈప్రాంత విద్యార్థులకు లాప్‌టాప్‌లను అందజేశారన్నారు. తాను ఎవరికీ వ్యతిరేకం కాదని అందరివాడినని, టిడిపి గెలుపుకోసం పనిచేస్తున్న కిందిస్థాయి కార్యకర్త నుండి మండల ,నియోజకవర్గ స్థాయి నేతలతో , కార్యకర్తలతో కలిసి పనిచేసే వ్యక్తినన్నారు .అనంతరం ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్యనాయుడు మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గంలో ప్రజల బాగోగులను చూసేందుకు యువకుడు, ఉత్సాహవంతుడు ఎన్‌ఆర్‌ఐ అయిన కాకర్ల సురేష్ ఒక ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి ఈప్రాంత ప్రజలకు వైద్యశిబిరాలు,



యువతకు క్రీడాపోటీల నిర్వహణ, ఉచిత నైపుణ్య శిక్షణా కోర్సులు, అన్నదాతకు ఉపకరణాలు , మహిళ జీవనోపాదికి బ్యూటీషియన్ కోర్సులు , నిరుపేద చిరు వ్యాపారులకు తోపుడు బండ్లను అందజేస్తూ నేడు వింజమూరు లో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసి 5రూపాయలకే భోజనం అందజేయడం కాకర్ల మంచి మనసును చూపుతుందన్నారు. ఈప్రాంతంలో క్యాంటీన్‌వలన పట్టణానికి వచ్చే వారి ఆకలి తీర్చేందుకు ఈ క్యాంటీన్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్రంలో వైఎస్‌ఆర్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి కూల్చివేతకు శ్రీకారం చుట్టిందేతప్ప మంచి చేయాలన్న తపన లేదన్నారు. టిడిపి హయాంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌లను నిర్ధాక్షిణ్యంగా తొలగించేసిందన్నారు. ఇలాంటి ప్రభుత్వం రాష్ట్రంలో పాలన అందించడం ప్రజలు చేసుకున్న పాపమన్నారు. మళ్ళీ సంక్షేమ ప్రభుత్వం చంద్రబాబునాయుడుతోనే సాధ్యమవుతుందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లాపరిషత్ మాజీ చైర్మెన్ చెంచలబాబు యాదవ్,టిడిపి రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, రాష్ట్ర లీగల్‌సెల్ అధ్యక్షుడు పోసాని వెంకటేశ్వరరావ్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు, ఉదయగిరి మార్కెట్‌కమిటీ మాజీ చైర్మెన్ దంతులూరి వెంకటేశ్వరరావ్, మాజీ కన్వీనర్లు యన్నం రామచంద్రారెడ్డి, గూడా నరసారెడ్డి, సీనియర్ నాయకులు ఖాజావలి, యువ నాయకులు కోడూరు నాగిరెడ్డి, మంచాల శ్రీనివాసులునాయుడు ,నియోజకవర్గంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలుపాల్గొన్నారు .

# వేసవిలో పశు పెంపకంపై పలు జాగ్రత్తలు తీసుకోవాలి

కోవూరు, ఏప్రిల్ 23ప్రభాతవార్త : వేసవి కాలంలో పాడి పశువులను వేడి గాల్పుల నుంచి కాపాడడం, పాల దిగుబడి తగ్గకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని డీఎల్‌డీఏ కార్యనిర్వాహణ అధికారి డాక్టర్ సోమయ్య అన్నారు. కోవూరులోని కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఆవు లతో పోల్చితే గేదెలు అధిక వేడిని భరించలేవన్నారు. దేశవాళీ ఆవులలో స్వేదగ్రంధాలు ఎక్కువగా ఉండడం వలన ఉష్ణోగ్రతను నియంత్రించుకోగల వన్నారు. అందుచేత ఆ జాతిపై వడదెమ్మ ప్రభావం ఎకునకవగా ఉండదన్నారు. అయితే సంకర జాతి పశు వుల్లో స్వేద గ్రంధాలు తక్కువగా ఉండడం వలన వాటిపై వడదెబ్బ ప్రభావం ఉంటుందన్నారు. ప్రదానంగా వడదెబ్బ పశువుల లక్షణాలు చూసినట్లయితే ఆ పశువులు మందకొడిగా అలసటగా కనబడ తా యన్నారు. దీంతో పాటు వాటిలో రొప్పు ఎక్కువగా ఉండి నాడి ఎక్కువగా కొట్టుకోవడమే కాకుండా శ్వా సక్రియ ఎక్కువగా ఉంటుందన్నారు. ఈ విధమైన లక్షణాలు కనిపించిన వెంటనే అటువంటి పశు వులను చల్లటి ప్రాంతాలకు చేర్చి చల్లని వాతావ రణంలో ఉంచాలన్నారు. శరీరం అంతా చల్లని నీ టితో తడపాలని పాడి రైతులకు సూచించారు. వీటి తో పాటు చల్లని మంచి నీరు సమృద్ధిగా తాగించి అవసరమైతే పశువు పరిస్థితిని బట్టి పశువైద్యునితో వైద్యం చేయించేలా తగు చర్యలు తీసుకో వాలన్నారు. ఈ వేసవిలో





వడదెబ్బకు గురికాకుండా వాటిని ఉదయం 10 గంటలు, సాయంత్రం 5 గంటల తరువాత మాత్రమే మేతకు బయటకు వదలాలన్నారు.ముఖ్యంగా ఈ వేసవి సమయంలో పశువులను పాకలోనే ఉంచి మేపడం మంచిదని సూచించారు. అవసరమైతే పశువుల షెడ్ చుట్టూ గోనె పట్టలు కట్టి వాటిని నీటితో రోజుకు రెండు మూడు సార్లు తడిపితే చల్లని వాతావరణం సోకుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్యులు డాక్టర్ వసంతరాయలు ఉన్నారు.

# టిడీపి గుండాల అరాచకాలు అరికట్టాలి

**కొడవలూరు ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** కొడవలూరు మండలంలోని నార్త్‌రాజుపాలెం సెంటర్‌లో ఆదివారం వందలాది స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలసి వైసీపీ నాయకుడు, నెల్లూరు డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు, నార్త్ రాజుపాలెం సెంటర్‌లో ఇతర గ్రామాల నుండి వస్తూన్న ఆటోలను ఆపి డ్రైవర్ల వద్ద రౌడీ మాములు వసూళ్ల చేస్తు తెలుగుదేశం పార్టీ గుండాలను, రౌడీలు చేస్తున్న ఆరాచకాలను ఆరికట్టాలని వారికి హెచ్చరికలు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఆటో డ్రైవర్ల వద్ద మాములు వసూళ్ల చేస్తూన్న గుండాలను, రౌడీల ఆరాచకాలను అడ్డుకట్ట వేశామని, ఆవిషయం తిరిగి నిన్న పునరావతం జరిగిందిని, ఇందంతా తెలుగుదేశం పార్టీ గుండాలు, రౌడీలే చేశారని పేర్కొన్నారు. ఆలూరుపాడు వైసీపీ సర్పంచ్‌ను తెలుగుదేశం పార్టీ గుండాలు దాడి చేశారు, అంతేకాక నార్త్‌రాజుపాలెం సర్పంచ్ సుప్రియ భర్తను కుల దూషణ చేసి, గొడవకు దిగారు మరియు తన చిన్నాన కుమారుడైన ఆమర్ అనే వ్యక్తిని పోలం విషయంలో లేని పోని దుర్భాషలాడేరని, ఈ వరస సంఘటనలకు కారణం కొడవలూరు మండల తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్, యల్లాయపాలెం ఎంపీటీసీ, కరకటి మల్లికార్జున మరికొందరు అని తెలిపారు. ఈ విషయమై స్థానిక పోలీస్‌స్టేషన్లో కేసు ఫిర్యాదు చేశామని తెలిపారు. వీరి పై కఠన చర్యలు తీసుకోవాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు. అంతేకాక మరోసారి ఈదే విషయాలు పునరావృతం అయితే తస్మా జాగ్రత్త హెచ్చరికలు జారిచేయడం జరిగింది.



ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గంధం వెంకటశేషయ్య, ఎంపిపి గాలి జ్యోతి, సర్పంచ్ బొచ్చు సుప్రియ, మండల వైసీపీ నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## మన్‌కి బాత్ వందవ కార్యక్రమం

**బుచ్చి ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** బుచ్చిరెడిపాళెంలో భారతీయ జనతాపార్టీ బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాల్టీ మండల కార్యవర్గ సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నమామీ గంగే రాష్ట్ర ప్రముఖ్ మిడతల రమేష్, ఓబిసి మోర్చ జిల్లా అద్యక్షులు యాకసిరి పణిరాజు పాల్గోన్నారు.ఈ సందర్భంగా నమామి గంగే రాష్ట్ర ప్రముక్ మిడతల రమేష్ మాట్లాడుతు బుచ్చిరెడ్డిపాళెంలో కనిగిరి రిజర్వాయర్ రైతుల సౌకర్యార్ధం బ్రిటిష్ వారు ప్రతిష్టాత్మకంగా నిర్మించడం జరిగిందని అన్నారు. అయితే వైకాపా నాయకులు చెరువు కట్టను గ్రావిల్ మాఫీయాగా ఏర్పడి ఎత్తివేస్తున్నారని అన్నారు.వెంటనే గ్రావిల్ మాఫియాపైన అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఓబిసి మోర్చ జిల్లా అద్యక్షులు యాకసిరి ఫణిరాజు మాట్లాడుతు భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ నిర్వహిస్తున్నటువంటి మనకిబాత్ 100వ కార్యక్రమంలో ఈనెల 30 ఆదివాం జరుగుతున్న సందర్భంగా మనకి ఈకార్యక్రమాన్ని బూత్‌స్థాయిలో శక్తి కేంద్రం స్థాయిలో నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన ఓబిసి మోర్చ జిల్లా అద్యక్షులు ఫణిరాజుని శాలువాలు కప్పి పూలమలలు వేసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాల్టీ మండల అద్యక్షులు



రామిశెట్టి మోహన్‌బాబు, జిల్లా కార్యదర్శి కాసా శ్రీనివాసులు, కిసాన్ మోర్చ జిల్లా ప్రధాన కార్యదరి ్శ చేవూరు వినయ్‌నారాయణ, ఉపాధ్యాక్షులు గోళ్ల నరసింహులు ,బుచ్చిరెడ్డిపాళెం మండల ప్రధానకార్యదర్శి గంగపట్నం శ్రీనివాస్‌తేజా మండల ఉపాద్యక్షులు సందల నాగేశ్వరరావు, ఓబిసి మోర్చ మండల అద్యక్షులు బూదరపు రవి,ప్రధానకార్యదర్శి నీలం వెంకటేశ్వర్లు, గొట్టుముక్కల శ్రీనివాసులు, పాల రమేష్, శేషయ్య కార్యకర్తలు పాల్గోన్నారు.

## ఘనంగా పోలేరమ్మ జాతర

**సీతారామపురం ఏప్రిల్ 23 ప్రభాతవార్త** సీతా రామపురం మండలంలోని ఓగూరువాండ్ల పల్లి గ్రా మంలో ఆదివారం నిర్వహించిన పోలేరమ్మ జాతర మహోత్సవం ఘనంగా నిర్వహించారు. పోలేరమ్మ జాతర రా ష్ట్ర పోలీస్‌హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ మెట్టుకూరు చిరంజీవిరెడ్డి పాల్గోని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.గ్రామస్తులందరు ఆలయం వద్దపొంగళ్ళు నిర్వహించి భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు. కత్తి,గజ్జ, నృత్య కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. అయ్యావారిపల్లి సర్పంచ్ చింతనబోయిన దుర్గయ్య యాదవ్,వైసిపి నాయకులు యారవ మోహన్‌రెడ్డి, యారవ బా స్కర్‌రెడ్డి ,తిరుపతిరెడ్డి,శేఖర్‌రెడ్డి,వెంగలరెడ్డి,రమణారెడ్డి,తోడచిన్న అల్లూరురెడ్డి,పెద్ద అల్లూరురెడ్డి, ఓగూరు శ్రీనివాసులు, మాజీ సర్పంచ్‌లు చంద్రమౌళి,శ్రీనివాసులు,చిన్నపరెడ్డి,హర్షిరెడ్డి గ్రామస్తులు పాల్గోన్నారు.



## వాకర్స్ సేవా కార్యక్రమాలు ప్రశంసనీయం



**బిట్రగుంట, ఏప్రిల్ 23 ప్రభాతవార్త** మండల కేంద్రమైన బిట్రగుంటలోని వాకర్స్ అసోసియేషన్ చేపట్టే ప్రజోపయోగ కార్యక్రమాలు ప్రశంసనీయమని బిట్రగుంట ఇన్‌చార్జ్ ఎస్ఐ ఆదిలక్ష్మి తెలిపారు. బోగోలులోని పోలీస్ ఔట్‌పోస్ట్ వద్ద బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తాగునీటి చలివేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. సబాజ సేవకు వయసుతో సంబంధం లేదని ఎంతోమంది పెద్దలు వున్నారని వారంతా ఇటువంటి కార్యక్రమాలు కొనసాగించడం నేటి యువతకు మార్గదర్శకమన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు ఎ.కె.సుందర్‌రాజ్, అధ్యక్షులు ఆర్.శశికుమార్, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## ప్రసాద్ సెంట్రల్ లేబరేటరీని ప్రారంభించిన ఎమ్మెల్యే సతీమణి ఆదిలక్ష్మి



**కావలి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త** కావలి పట్టణ ఓవర్ బ్రిడ్జి సెంటర్ ఏరియా వైద్యశాల ఎదురుగా డాక్టర్ ఆనంద్ వైద్యశాల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పా టు చేసిన ప్రసాద్ సెంట్రల్ లేబోరేటరీని ఆదివారం కావలి ఎమ్మెల్యే రా మిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సతీమణి ఆదిలక్ష్మి ప్రా రంభించారు. ఈ సంద`ర్భంగా ఆమె మాట్లాడారు. కావలి పట్టణంలో అంతర్జాతీయ ప్రమాణాలతో, అధునాతన పరికరాలతో నూతనంగా ప్రసాద్ సెంట్రల్ లేబోరేటరీని ప్రారంభించడం ఎంతైనా అభినందనీయమన్నారు. కావలి ప్రాంత ప్రజలు వ్య యప్రయాసాలతో ఎక్కడికో వెళ్లకుండా కావలిలోనే ఇలాంటి సౌకర్యాలు కల్పిం చిన డాక్టర్ ఆనంద్ హాస్పిటల్ అధినేత డాక్టర్ ఆనంద్‌ను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. కావలి పట్టణానికి ఇలాంటి సౌకర్యాలు కల్గిన అంతర్జాతీయ ప్రమాణాలు కల్గిన లేబోరేటరీ అవ సరం ఎంతైనా వుందన్నారు. ఈ కా ర్యక్రమంలో ఐయంఎ అధ్యక్షులు డాక్టర్ సతీష్, కార్యదర్శి డాక్టర్ శ్రీధర్, డా క్టర్ మాధవిలత, డాక్టర్ మాధవరెడ్డి, వైసిపి నేతలు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, పొనుగోటి అనూరాధ, డాక్టర్లు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతం కావడంతో ఆందోళన



**వెంకటాచలం ఏప్రిల్ 23 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ రోజురోజుకు ఆదరణ పెరగడంతో వైసిపి నాయకులకు ఆందోళన మొదలైందిని యువత ఎక్కువ మంది పార్టీలో చేరుతున్నారని మావిళ్లపల్లి శ్రీనివాసులు నాయడు ఆరోపించారు. మండలంలో టిడిపి కార్యలయంలో ఆదివారం విలేకర్ల సమావేశమే ఏర్పాటు చేసి మాట్లాడారు. చవటపాళెం పంచాయతీలోని ఎర్రగుంట చెందిన యువత ఎక్కువ సంఖ్యలో పార్టీలో చేరడంతో వైసిపి నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. రోజురోజు ఆరాచకాలు పేరగడంతో పార్టీలో చేరేందుకు యువత ముగ్గు చూపడం జరుగుతుందన్నారు. రానున్న రోజులో టిడిపి పార్టీ గెలుపు కాయం అన్నారు. మా నాయకుడు సోమిరెడ్డి ఓడినా గెలిచి నిత్యం ప్రజల మద్యలో ఉండి ప్రజా సమస్యల కోసం నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు. మొన్న టిడిపిలో చేరిన వాళ్లు ఏ నియోజకవర్గం ఓటర్లు నిరూపించడానికి సిద్దంగా ఉన్నామన్నారు.

## గురుకుల పాఠశాల విద్యార్థులకోసం మజ్జిగ చలివేంద్రం



**సంగం ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** సంగంలోని గురుకుల పాఠశాల 5 వ తరగతి మరియు ఇంటర్ ప్రవేశ పరీక్షలకు హాజరౌతున్న విద్యార్ధులు, బయట ప్రాంతాల నుండి వస్తున్న తల్లిదండ్రులకోసం పరీక్ష సెంటర్ వద్ద మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు కంఠాబత్తిన రఘునాదరెడ్డి, రావుల ప్రసాద్‌గౌడ్, మాజీ జడ్‌పిటిసి మడగల దేవసహాయం, తలుపూరు పాడు మాజీ సర్పంచ్ వైసిపి నాయకులు షేక్ ఖరిముల్లా, సర్పంచ్ చందన్‌కుమార్, సర్పంచ్ పట్టాభిరామిరెడ్డి, ఆలయ చైర్మన్ పెరుమాళ్ల రవీంద్రబాబు, మల్లికార్జున, పట్టెం వేణు, అనుమాలశెట్టి రామారావు, రాచపూటి రాంబాబు, జనార్దన్‌రెడ్డి, శివ కామేశ్వరరావు, మురళీ, వేణు, కరుణాకర్, కళ్యాణ్ శ్రీనివాసులు పాల్గోన్నారు.

## రిసర్వే స్టోన్‌ప్లాంటేషన్ పరిశీలన



**సైదాపురం ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** మండల పరిధిలోని జోగిపల్లి గ్రామంలో నిర్వహిసు_్తన్న రైతుల పొలాల హద్దులకు సంబందించిన రిసర్వే స్టోన్ ప్లాంటేషన్‌ను జిల్లా సర్వే అసిస్టెంట్ డైరక్టర్ హనుమాన్ ప్రసాద్ ఆదివారం పరిశీలించారు. ఆయన వెంట డిఎస్ శ్రీరామమూర్తి, రి సర్వే డిప్యూటి తహసిల్దారు ఆర్‌వి ప్రసాద్, సర్వేయర్ హాజరత్తయ్య, తదితరులున్నారు.

# అతిరధమహారధులతో అన్న క్యాంటీన్ ప్రారంభం





**వింజమూరు, ఏప్రిల్23ప్రభాతవార్త:** వింజమూరు పట్టణంలోని విఆర్ ఫంక్షన్‌ప్లాజా ఎదురుగా కాకర్ల చారి టబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కాకర్ల వెంకటసు బ్బానాయుడు-ప్రమీల దంపతుల ఆశీస్సులతో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌ను ఆదివారం అతిర థమహారథులచే ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉద యగిరి మాజీ ఎమ్మెల్యే బొ ల్లినేని వెంకటరామారావ్, ఆత్మకూరు మాజీ ఎమ్మె ల్యే కొమ్మి లక్ష్మయ్యనాయుడు, మాజీ జడ్పీటిసి చైర్మెన్ చెంచలబాబు యాదవ్, టిడిపి రాష్ట్ర న్యాయ సలహా సంఘం అధ్యక్షుడు పోసాని వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్‌చౌదరి హాజ రయ్యారు. ముందుగా ట్రస్ట్ నిర్వాహకులు కాకర్ల సురేష్ ప్రారంభానికి వచ్చిన అతిథులను మేళ తాళాలతో , భాజాభజంత్రీల నడుమ ఆహ్వానం పలి కారు. క్యాంటీన్‌ను మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావ్ ప్రారంభించారు. ముందుగా క్యాంటీన్‌లో సిద్ధంగా ఉన్న అన్నం, కూరలను పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మెట్టప్రాంత మైన ఉదయగిరి నియోజకవర్గంలోని వింజమూ రులో పేదలకు పట్టెడు అన్నంపెట్టి కడుపు నింపే భాగ్యాన్ని కాకర్ల ట్రస్ట్ చైర్మెన్ సురేష్ పొందార న్నారు. ట్రస్ట్ ద్వారా ఎంతో మంది పేదలు 5రూ పాయలకే భోజనాన్ని పొంద వచ్చున్నారు. నియో జకవర్గంలోని అతి పెద్ద మండలమైన వింజమూ రుకు వివిధ పనుల నిమిత్తం వస్తున్న ప్రజలకు వేసవిలో కూలి పనులకు వెళ్ళేవారికి , చిన్నపాటి వ్యాపారులకు క్యాంటీన్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ట్రస్ట్ చైర్మెన్ కాకర్ల సురేష్ మాజీముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా యువనేత నారా లోకేష్ స్ఫూర్తితో వాణిజ్యకేంద్రంగా ఉన్న వింజమూరులో అన్న క్యాంటీన్‌ను ఏర్పాటు చేయడం అభినంద నీయమన్నారు. సురేష్ సొంత గ్రామమైన యర్రంరెడ్డి పల్లి నుండి ఈనెల 27 నుండి ఉచితంగా వైద్యం రిక్షలతోపాటు వైద్యసేవలను అందించి ఉచితంగా మందులను పంపిణీ చేసేందుకు జిల్లాలోనే తొలిసారిగా కాకర్ల సురేష్ తన సొంత నిధులను వెచ్చించి సంజీవిని ఆరోగ్యరథం ద్వారా నియో జకవర్గంలోని అన్ని గ్రామాల్లో వైద్య సేవలను అందించడం అభినందనీయమన్నారు. మరిన్ని సేవా కా ర్యక్రమాలను చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ముఖ్యఅతిథులను శాలువాలతో, పూల మాలలతో కాకర్ల సురేష్ ఘ నంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో జిల్లాపరి షత్ మాజీ చైర్మెన్ చెం చల బాబు యాదవ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, రాష్ట్ర లీగల్‌సెల్ అధ్య క్షుడు పోసాని వెంకటేశ్వరరావ్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కా ర్యదర్శి చల్లా శ్రీనివాసులు, ఉదయగిరి మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ దం తులూరి వెంకటేశ్వరరావ్, మాజీ కన్వీనర్లు యన్నం రామచంద్రారెడ్డి, గూడా నరసారెడ్డి, సీనియర్ నాయకులు ఖాజావలి, యువ నాయకులుకోడూరు నాగిరెడ్డి, మంచాలశ్రీనివా సు లునాయుడు ,నియోజకవర్గంలోని టిడిపి నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రపంచ పుస్తక దినోత్సవం



**బుచ్చి ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** ప్రపంచ పుస్తక దినో త్స వం పురస్కరించుకొని బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీగో పాలకృష్ణయ్యస్కూల్‌ల్లో విద్యార్థులు పాఠ్యపుస్తకాలు కాకుండా పాఠశాల గ్రంధాలయంలోని ఎవరికి నచ్చి న పుస్తకాన్ని వారు చదువుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నేలనూతల శ్రీదర్ మా ట్లాడుతు చిరిగిన చొక్కా అయినా వేసుకో కాని మం చి పుస _్తకం కొనుక్కో అని ఒక మహానుబావుడన్నారని ఆయన తెలిపారు. పుస్తకం హస్తభూషణం అన్నారు. పెద్దలు చేతిలో పుస్తకం ఆ చేతికి అలంకారమని అన్నారు. నేటి విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలు మాత్రమే చదువుతున్నారు. ఇది సరిపోదు. ఇంకా ప్రపంచంలో విజ్ఞానాన్ని సంపాదించాలంటే అనేక రకాల పుస్తకాలు చదవాలని అన్నారు. మా పాఠశాల గ్రంధాలయంలో 16 వందల పుస్తకాలు ఉన్నాయి. విద్యార్థులకు ఉపాధ్యాయులకు ఉపయోగపడే విధంగా ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర ్భంగా పుస్తకం చదివే ప్రతి పాఠకుడికి అభి నందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గోనా న్నరు.

## వేసవిలో ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ ప్రశంసనీయం




**కావలి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** సవికాలం ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేయడం ఎంతైనా ప్రశంసనీయమని కావలి ఆర్టీసి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. గ్రీన్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఆర్టీసి డిపో ఆవరణలో మంచినీరు, మజ్జిగ ప్రయాణికులకు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గ్రీన్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్య క్షురాలు వేమూరి గాయత్రి మాట్లాడుతూ తమ సం స్థ ఆధ్వర్యంలో గతంలో బస్టాండ్ ఆవరణలో మొ క్కలు నాటడంతో పాటు సిమెంటు బెంచిలు ఏర్పా టు చేశామన్నారు. ఆర్టీసి అధికారుల కోరిక మేరకు వెయ్యి మందికి మజ్జిగ అందజేశామన్నారు. సంస్థ సభ్యులు శ్రీలేఖ, విజయ, రజని, శ్రీలత, పద్మ, నిహాల్, నేహశ్రీ, పద్మావతి, ఆర్టీసి అసిస్టెంట్ మేనేజర్ కె.వి.ఆర్.బాబు తదితరులు పాల్గొన్నారు.

## మా ఎమ్మెల్యే గూర్చి మాట్లాడితే తాట తీస్తాం



**కోవూరు, ఏప్రిల్ 23ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో పయనింపజేస్తున్న ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డిపై మరోసారి మాట్లాడితే తాట తీయడమే కాకుండా చాట , చీపుర్లతో బుద్ధి చెబుతామని కోవూరు వైసీపీ మహిళా నేతలు తీవ్రస్థాయిలో కోవూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి దినేష్‌రెడ్డిని హెచ్చరించారు. కోవూరులోని వైసీపీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటీవల దినేష్‌రెడ్డి కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డిని నాలుక కోస్తామని అనడం తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నీతికి నిజాయితీకి మారుపేరుగా ఉండే ప్రసన్నకుమార్‌రెడ్డి గురించి మాట్లాడే నైతిక విలువ దినేష్‌రెడ్డికి గానీ, వారి తండ్రి శ్రీనివాసులురెడ్డికి గానీ లేదన్నారు. 6 సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ప్రసన్నకుమార్‌రెడ్డి గురించి మాట్లాడే అర్హత దినేష్‌రెడ్డికి లేదని వారు హెచ్చరించారు. కేవలం ఉనికి కాపాడుకునేందకే విమర్శలు చేస్తే సహించేది లేదన్నారు. కనీసం రాజకీయ అనుభవం లేకుండా ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి నీకు ఎక్కడిది అని అన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి అంటే ప్రసన్న, ప్రసన్న అంటే అభివృద్ధి అని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఇకమీదట మా ఎమ్మెల్యేపై మరోసారి నోరు జారితే మాటలతో కాదు చేతతో సమాధానం ఇస్తామని హెచ్చరించారు. ఎంతసేపటికి చెల్లని చెక్కులు ఇచ్చామని చెప్పిన దినేష్‌రెడ్డి.. అవి ఏమిటో చెప్పాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఇప్పటికే తెలుగుదేశం పార్టీని రాష్ట్ర ప్రజానీకం భూస్థాపితం చేశారని, ఏదో రెండు మూడు ఎమ్మెల్సీ సీట్లు గెలిస్తే అదేదో గొప్పని ప్రచారం చేయడం అవివేకం అన్నారు. రానున్న ఎన్నికల్లో మరలా ప్రజలు ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా ప్రసన్నకుమార్‌రెడ్డిని గెలిపించాలని రపజలు నిర్ణయించుకున్నారన్నారు. మరోసారి అవాకులు, చవాకులు పేలితే మా మహిళల సత్తా ఏమిటో దినేష్‌రెడ్డికి రుచి చూపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ టి. పార్వతి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, కోవూరు, గంగవరం, పోతిరెడ్డిపాలెం సర్పంచ్‌లు వై. విజయ, వై. లక్ష్మీకుమారి, ఎన్. శ్రీవాణి, జొన్నవాడ దేవాలయ ట్రస్టు బోర్డు సభ్యులు టి. సుప్రజ, కోవూరు మండలం వైసీపీ మహిళా అధ్యక్షురాలు టి. జ్యోతి, ఎంపీటీసీ సభ్యురాలు మహాలక్ష్మి, సుప్రజ, వారునడ సభ్యులు పద్మ, సుప్రజ, సౌందర్య, నాగమ్మ, మహిళా నేతలు జి. సుజని, ఏ. అపర్ణ, బుజ్జమ్మ, తదితరులు ఉన్నారు.

## ఇళ్ల నిర్మాణాల విషయంలో అలసత్వం వద్దు



కోవూరు, ఏప్రిల్ 23ప్రభాతవార్త : జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాల విషయంలో లేఅవుట్ అధికారులు హౌసింగ్ , సచివాలయ ఉద్యోగులు అలసత్వం లేకుండా నిర్మాణాలు వేగవంతం అయ్యేలా దృష్టి పెట్టాల్సి న అవసరం ఎంతైనా ఉందని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరు మండలం గుమ్మలదిబ్బ జగనన్న లేఅవుట్‌లో ఆయన హౌసింగ్ సచివాలయ ఉద్యోగులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో సదుద్దేశంతో ఇంత విలువైన స్థలాలు కొనుగోలు చేసి ఇళ్ల స్థలాలకు ఇస్తే అందులో నిర్మాణాలు చేసుకోకుండా లబ్దిదారులు అలసత్వం ప్రదర్శించడం మంచిది కాదన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఈ మంచి అవకాశాన్ని వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. లేఅవుట్ అధికారులు, హౌసింగ్, గ్రామ సచివాలయ ఉద్యోగులు లబ్దిదారులతో కలిసి నిర్మాణాలు మరింత వేగవంతం అయ్యేందుకు తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ఇన్‌చార్జి ఏఈ వెంకటేశ్వర్లురెడ్డి, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.


## బయటపేర్లుతో రాజకీయం చేయడం సిగ్గు చేటు



**వెంకటాచలం ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** బయట వ్యక్తులను తీసుకోని వచ్చి సర్వేపల్లి నియోజకవర్గంలో పార్టీ కండవాలు కప్పి బారీ స్ధాయిలో పార్టీలో చేరారని సోమిరెడ్డి ప్రకటనలు చేయటం సిగ్గుచేటుని జిల్లా వైసిపి అదికార ప్రతినిది మందల వెంకటశేషయ్య ఆరోపించారు. ఆదివారం వెంకటాచలంలోని వైసిపి కార్యలయంలో విలేకర్ల సమావేశము ఏర్పాటు చేసి మాట్లడారు. ముగ్గురు వ్యక్తులు తప్ప మిగిలిన వారిని కనీసం సర్వేపల్లి నియోజకవర్గంలోని ఓటర్లు కూడ కాదని, ఓటర్లుని నిరూపిస్తే రాజకీయల నుంచి వైదలగతాన్నారు. మూడువ సారి సర్వేపల్లి నియోజకవర్గంలో కాకాణి గోవర్ధన్‌రెడ్డి యాట్రిక్ సాదించడం కాయం అన్నారు. సర్వేపల్లిలో చరిత్ర సృష్టించబోతునమన్నారు. అప్పడు అప్పుడు, ఒక్క నాయకుడు వచ్చి అవాక్కులు, చావాక్కులు పేల్చి మేప్పు పోందాలన్ని డ్రామాలు చేయటం మావిళ్లపల్లి అలవాటు అన్నారు. రైతులకు చెక్కులు ఇచ్చి దళితలకు అగ్రిమెంట్ చేసుకోపి చెక్కులు ఇచ్చి, చెక్కు బోనస్ కేసులు జైలుకు వెళ్లీన నీచమైన చరిత్ర నీదికదిని ప్రశ్నంచారు. రిలయన్స్ పెట్రోల్ బంకును లీజుకుని తీసుకోని కేసులు నమోదు చేయించుకోని జైలుకు వెళ్లింది గుర్తు లేదాని ప్రశ్నంచారు. నాలుగుసార్లు మట్టి కరిపించిన సర్వేపల్లి ప్రజలు మరోసారి ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కసుమూరు సర్పంచ్ శివకూమర్, నరసయ్య, నరేష్, గోపాల్ తదితరులు పాల్గోన్నారు.

## పులికల్లు పంచాయితీకి జిల్లా స్ధాయి ఉత్తమ అవార్డు

**పొదలకూరు ఏప్రిల్ 23 ప్రభాతవార్త** మండలంలోని పులికల్లు పంచాయితీకి జిల్లా స్ధాయి ఉత్తమ అవార్డు లభించింది. మండల స్ధాయిలో మరో నాలుగు అవార్డులు పొందింది. జిల్లా స్ధాయిలో " చైల్డ్‌ఫ్రెండ్లి పంచాయితీ " అవార్డు సాధించింది. జాతీయ పంచాయితీరాజ్ దినోత్స వాన్ని పురస్కరించుకొని ఈ అవార్డులను ప్రకటించారు. జిల్లా స్ధాయి అవార్డులను సోమవారం జిల్లా కలెక్టర్ అంజేయనున్నారు. పులికల్లు సర్పంచ్ జివి సుబ్బమ్మ, కార్యదర్శి మాధవిలు ఈ అవార్డు అందుకున్నారు. కాగా మండల స్ధాయిలో చైల్డ్ ఫ్రెండ్లి అవార్డు వాటర్ సఫిషియంట్ పంచాయితీ ,క్లీన్ అండ్ గ్రీన్ పంచాయితీ అవార్డులను పొందింది. ఈ సందర్భంగా సర్పంచ్ జి.వి సుబ్బమ్మ కార్యదర్శి మాధవిలు మాట్లాడుతు రాష్ట్ర వ్యవసాయశాఖ మం త్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ప్రోత్స హం సహాయ సహకారాలతో పంచాయితీని అభివృద్ది పధంలో నడిపిస్తున్నామని



వార్త ఈడీ గౌరవ్ సంఘీ పుట్టినరోజు సందర్భంగా కావలి దేవదానం మెమోరియల్ ఆసుపత్రిలో ప్రముఖ సర్జన్ మాజీ మున్సిపల్ కమిషనర్ డాక్టర్ ప్రభాకర్ నాయుడు కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు శివకుమార్, వినయ్ వినోద్ బాబు వార్త కావలి స్టాప్ రిపోర్టర్ ఓలేటి నాగేశ్వరరావు, సిబ్బంది మస్తాన్, వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.